AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
సంపుటి : 15 సంచిక : 192
గురువారం 8, మే 2025
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily






# "సింధూర్"తో అప్రమత్తం

- సైన్యానికి మనోధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

మిగతా 2లో



'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధ వారం ఉదయం అధికారులతో నిర్వహి ంచిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీ యాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు.



## లంకా దహనంలాగా సైన్యం దాడులు

ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్

2

## భారత్‌తో ఉద్రిక్తతలు తగ్గాలన్నదే మా లక్ష్యం

**రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం: పాక్ రక్షణ మంత్రి**

ఇస్లామాబాద్, అక్షిత ప్రతినిధి :

భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని , ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు. ఒకవేళ ఇండియా వెనుకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు.

## దేశంలో భయానక పరిస్థితులు లేవు



2

## మాక్ డ్రిల్ విజయవంతం



2



## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

వ్యోమికా సింగ్...
సోఫియా ఖురేషి

2



## ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి



2

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

మిగతా 2లో

హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.





## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్ప తప్పించాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

మిగతా 2లో

కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు.

# లంకా దహనంలాగా సైన్యం దాడులు

## ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు-బెట్టినట్లు- పేర్కొన్నారు. శత్రువకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.

# చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

## వ్యోమికా సింగ్...సోఫియా ఖురేషి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు- తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా అధికారులు ఎవరన్నది ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానికి రంగంలో ఎంతో పేరు పొందారు. హై-రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.

# దేశంలో భయానక పరిస్థితులు లేవు

## ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు

## నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

# మాక్ డ్రిల్ విజయవంతం

## సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సొ÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

# "సింధూర్"తో అప్రమత్తం






## సైన్యానికి మనోధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

## అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు

## ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి

## 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్

## ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు

## అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

## పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి

## పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి

## కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు. అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

## దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి-ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు- తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు- అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు-ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు-న్నట్లు- సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటు-ంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే-తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది.

# పేదల కోసం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం





## ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభం

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని "గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్" మరియు "బైబిల్ ఫౌండేషన్" సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్ మరియు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ శిబిరం జీడిమెట్ల డివిజన్‌లోని అయోధ్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ తరహా వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో సహాయపడతాయని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేదల పట్ల సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, బైబిల్ మిషన్ సంస్థలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బైబిల్ మిషన్ పాస్టర్ చిట్టి బాబు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిహెచ్ఎంసి బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఇతర బిఆర్ఎస్ నేతలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా అవసరమైన అనేకమంది పేద ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మృతుడు కుటుంబానికి డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామంలో సప్పిడి సత్తయ్య అనారోగ్యంతో బాధపడు మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మృతుడు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ 3000 వేల రూపాయలు దాహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు ,మాజీ ఉప్ప సర్పంచ్ కమటం సురేందర్ , మాజీ ఉప్ప సర్పంచ్ ముక్తాల రవి, బాలకృష్ణయ్య, బోడ వెంకటయ్య, ముక్కాల ఈదన్న, ప్రకాష్ గౌడ్, ఆవుల్ దాస్ సత్యనారాయణ, ఇమిడి రాములు , ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ వున్న తమ పిల్లలను తల్లిదండ్రులు మరింత ప్రోత్సహించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రతిభ వున్న పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్న ఎస్.ఐ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అభినందించారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా పనిచేస్తున్న దామెరుప్పుల దేవేందర్ తనయుడు మాస్టర్ దామెరుప్పుల అక్షిత్ రవీంద్ర ఠాగూర్ వ్రాసిన "వేర్ ది మైండ్ ఈజ్ విట్‌ఆవుట్ ఫీయర్" రచనను ఏడు భాషల్కైన తెలుగు,కన్నడ,హిందీ,బెంగాలి,మరాఠితో పాటు ఇంగ్లీష్,స్పానిష్ భాషల్లో మూడు నిమిషాల పది గడియల్లో కంఠస్థంతో ఆనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించాడు. ఈ సంస్థవారు ఇటీవల మాస్టర్ అక్షిత్ పేరును ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ నమోదు చేసినట్లుగా జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మాస్టర్ అక్షిత్‌కు అందజేసారు. ఈ సందర్భంగా అక్షిత్ సాధించిన ఘనతను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా తిలకించి మాస్టర్ అక్షిత్‌తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, స్వప్న, మెంటర్ కోమనేని రఘును పోలీస్ కమిషనర్ అభినందించాడు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణ భాగంగా పోలీసులు బీజీగా వున్న తమ పిల్లల అభ్యున్నతి కొసం కొద్ది సమయాన్ని కేటాయిస్తూ తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలుపుతున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సీహెచ్.మంగమ్మకు గణితంలో పీ.హెచ్.డీ

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్. మంగమ్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు.'నిలువు పోరస్ ప్లేట్ అంతటా మాగ్నెటోహైడ్రోడైనమిక్ ద్రవ ప్రవాహం యొక్క వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రభావం' అనే అంశంపై ఆమె అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు



మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సిద్దులు మల్ల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మంగమ్మ అయస్కాంత ప్రభావంలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహాల సంక్లిష్ట ప్రవర్తనను అన్వేషించినట్లు తెలిపారు. ఆమె అధ్యయనం అస్థిర, స్థిరమైన మాగ్రెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్డీ) ప్రవాహాలపై దృష్టి పెట్టి, స్నిగ్ధత విక్షేపణ, రసాయన ప్రతిచర్యలు, సోరెట్, డుఫోర్ ప్రభావాలు, రేడియేషన్, వేరియబుల్ ద్రవ లక్షణాలు, స్తరీకరణ వంటి పారామితులను కలుపుకున్నట్టు పేర్కొన్నారు. సారూప్ పరివర్తనలు, పరిమిత మూలక పద్ధతి, రంజ్-కుట్టా షూటింగ్ పద్ధతి వంటి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి, ఈ పరిశోధన వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్ లపై వివిధ భౌతిక పారామితుల ప్రభావంపై విలువైన అంతర్దృష్టులను అందించినట్టు వివరించారు. డాక్టర్ మంగమ్మ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్, అక్షిత బ్యూరో:**

భూ భారతి చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వర్ధన్నపేట మండలం కట్రియాల, ఇల్లంద గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేయడమైనది. బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకున్నారు. భూ భారతిపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ధన్నపేటను పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసు లు, హద్దుల నిర్ధారణ, పార్ట్ -బీ కింద చేర్చిన భూ ముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్‌పరిశీలించారు. అనంతరం మండలంలోనిఇల్లంద వ్యవసాయ మార్కెట్లో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రావాణా జరిగేలా చూడాలని మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తహసీల్దార్ విజయసాగర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో రమేష్ సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అల్వాల్ వృద్ధ దంపతుల దారుణ హత్య: కరుడుగట్టిన నేరస్థుడు అరెస్ట్

**జైలు నుంచి విడుదలై, వృద్ధ దంపతులను హత్య చేసి పరారైన పాత నేరస్థుడు**

**అక్షిత న్యూస్ / పేట్ బషీరాబాద్ :**

చిన్ననాటి నుండే దొంగతనాలకు అలవాటు పడి , పలు చోరీ, హత్య, రేప్, అటెంప్ట్ మర్డర్ వంటి ఘోర నేరాల్లో జైలుకు వెళ్ళి , తాజాగా జైలు నుంచి విడుదలైన ఓ నేరస్థుడు అల్వాల్‌లో వృద్ధ దంపతులను అత్యంత దారుణంగా హత్య చేసి వారి దగ్గర ఉన్న నగలు, డబ్బులు దోచుకున్నాడు. ఈ కేసు స్థానికంగా సంచలనమైంది, దీనిపై అల్వాల్ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేయడంతో నిందితుడి వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేరస్తుడు గతంలో 29 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఈ నెల 3వ తేదీ, అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్య నగర్ లో జరిగిన ఈ హత్యలో కనకయ్య (70) మరియు రాజమ్మ (65) అనే వృద్ధ దంపతులు తమ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వారి తలలు పగలగొట్టి హత్య చేసి వారి దగ్గర ఉన్న నగలు, డబ్బులు దోచుకొని పరారయ్యాడు. స్థానికుల ఫిర్యాదును తీసుకున్న తర్వాత, అల్వాల్ పోలీసులు విచారణ ప్రారంభించారు. సీసీ ఫుటేజీ ఆధారంగా మరియు సాంకేతిక ఆధారాలతో, పోలీసులు జైలు నుంచి విడుదలైన నేరస్తుల వివరాలు సేకరించి, దర్యాప్తు వేగవంతం చేశారు. చివరికి, ఈ నేరాన్ని చింతకింది అనిల్ (37) అనే నేరస్తుడు చేసినట్లు గుర్తించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నిందితుడు చింతకింది అనిల్ చిన్నతనంలోనే దొంగతనాలకు అలవాటు పడిన వ్యక్తి. అతను పలు దొంగతనాలు, హత్య, రేప్ కేసులలో నిందితుడిగా ఉన్నాడు. గతంలో జైల్లో శిక్ష అనుభవించిన తరువాత, హైకోర్టు ద్వారా విడుదలైన అనంతరం, మళ్లీ అదే నేరాల వైపు వెళ్ళాడు. అనిల్ వయస్సు 37 సంవత్సరాలు,





అల్వాల్ మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన వాడు. అతనిపై రెండు దొంగతనం కేసులు, రాబరీ కేసు, హత్య, రేప్ కేసు, మూడు ఎక్స్టార్షన్ కేసులు, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అటెంప్ట్ మర్డర్ కేసు, బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక రేప్ కం మర్డర్ కేసలు ఉన్నాయి. ఇలాంటి అనేక కేసుల్లో అతని మీద రౌడీ షీట్ కూడా ఉంది. పోలీసులు అనిల్ ని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి వృద్ధ దంపతుల వద్ద దొంగిలించిన 2 సెల్ ఫోన్లు, బంగారు పుస్తె, 150 గ్రాముల వెండి, 20 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. అనిల్ దోచిన నగలు మరియు ఇతర వస్తువులను పోలీసులు జప్తు చేశారు.

**డిసిపి కోటిరెడ్డి ప్రెస్ మీట్**

హత్య కేసుపై దర్యాప్తు వివరాలను బుధవారం మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి మీడియాతో వివరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిందితుడి క్రిమినల్ చరిత్ర అనేక సంవత్సరాల నుండి కొనసాగుతోంది. అతనిపై 29 కేసులు ఉన్నాయి. జైలులో శిక్ష అనుభవించినప్పటికీ, అతను తన నేరబుద్ధిని మార్చుకోలేదు. చివరికి, వృద్ధ దంపతులను దారుణంగా హత్య చేసి, నగలు దోచుకున్నాడు" అని అన్నారు. ఈ ఘటన చాలా బాధాకరం, మన సమాజంలో ఇలాంటి దారుణాలు జరగడం వల్ల మనం ప్రజల భద్రత గురించి మరింత చర్చించుకోవాలి. ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కేసును పూర్తిగా పరిష్కరించేందుకు మేము అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.

# శతశాతం ఫలితాలు సాధనకు ఎమ్మెల్యే అభినందనలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని రెండువేల గత విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 100% సాధించడమే కాకుండా 549 మార్కులతో సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కు మర్యాదపూర్వక కలవడం




జరిగింది. ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని మరియు ఉపాధ్యాయులని అభినందించారు రాబోయే విద్యా సంవత్సరంలో ఇంకా మంచి ఫలితాలు సాధించి పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సున్నపోజు సోమయ్య, వెంకన్న, జానయ్య, లక్ష్మణ్ నాయక్ లు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరిపై ఉండాలి... డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు

**కోదాడ అక్షిత ప్రతినిధ**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా కోదండరామ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతాను రాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు మంచి కోసం జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం నాగు బండి వీరయ్య భద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ధర్మపత్ని ఎర్ర భారతమ్మ వారి కుమారులు ఎర్ర శ్రీనివాసరావు ఎర్ర చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు జ్యోతి, వశిష్ట ,గాయత్రి ,అనూష, విదిజ్ఞ చారు హాసినిల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సిఐ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటనారాయణ పైడిమర్రి సత్తిబాబు ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్ర భారతమ్మ, యర్ర. శ్రీనివాసరావు,జ్యోతి, చంద్రశేఖర్,అనూష,యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని,దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు..........



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# పెహల్గాం బాధిత మహిళలపై ట్రోల్ దాడులు

## సంపాదకీయం...

**కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడిలో భర్తను కోల్పోయిన హిమాన్షి, తండ్రిని కోల్పోయిన ఆరతి మీనన్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యక్తిత్వ హననం జరుగుతున్నది. భర్త వినయ్ నర్వాల్ మృతదేహం ముందు కూర్చుని విలపిస్తున్న హిమాన్షి నర్వాల్ ఫోటో ప్రపంచమంతా వైరల్ అయ్యింది. ఆ ఫోటో ఒక్కటి చాలు! దేశమంతటా ఉగ్రవాద వ్యతిరేకత వెల్లువెత్తడానికి. తండ్రిని కోల్పోయిన కేరళకు చెందిన ఆరతి మీనన్ తన పిల్లలను కాపాడుకున్న తీరు మానవత్వం వున్న ప్రతి ఒక్కరిని కన్నీరు కార్చేలా చేసింది. మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళిని మోకాళ్ళపై కూర్చోబెట్టి భార్య, కూతురు ఎదురుగానే తలలోకి బుల్లెట్లు దించిన తీరును వారు చెబుతుంటే మన ఎదురుగానే జరిగినంత భీతి కలిగింది. ఈ తల్లులు ఇంత శోకంలో కూడా దేశ హితం కోసం ఏది చెప్పాలో, ఏది చెప్పకూడదో విచక్షణతో మాట్లాడారు. శాంతి కావాలి, ఉగ్రవాదాన్ని అంతం చేయండి, చంపిన వారు ముస్లింలే కానీ తిరిగి వెనక్కి రావడానికి సహాయపడిన వారు కూడా ముస్లింలే,**



కాల్చిన వారి మతాన్ని బట్టి వ్యవహరించకండి%ొ%అని గొప్పగా హితవు పలికారు. మన దేశ గౌరవాన్ని మరో మెట్టు ఎక్కించారు. ఇలాంటి మహోన్నతులపై ఉన్మాదం తలకెక్కిన ముష్కరులు సభ్య సమాజం సిగ్గుపడేలా, నాగరికతను సింధూ నదికి దూరంగా విసిరేసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. వారు ఉగ్రవాద బాధితులన్న సానుభూతి, మహిళలన్న విజ్ఞత కోల్పోయి నీచాతినీచంగా ట్రోల్ చేస్తున్నారు. హిమాన్షిపై చేసిన ఒక క్రూరమైన పోస్టు "ఈ%ొ%నీ కూడా %ొ%చంపితే అప్పుడు సపోర్టు చేసేది తురకలకి", "ఇదే తన భర్తను చంపడంలో సహాయం చేసింది". ఆరతి మీనన్‌పై కూడా ఇలాంటి ఘోరమైన పోస్టులు పెడుతున్నారు. సాయుధ ఉగ్రవాదులు వారి ఆత్మీయులను బలిగొంటే, ఈ సోషల్ మీడియా ఉగ్రవాదులు వారి వ్యక్తిత్వాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని, దేశం పట్ల వారి నిబద్ధతను బలి తీసుకుంటున్నారు. ఉన్మాదం తలకెక్కిన వారి చేతిలో వున్న ఆయుధాలే కాదు, సామాజిక మాధ్యమాలు కూడా మనల్ని బలి తీసుకుంటాయి. వాటి నుండి వచ్చిన తూటాలు శరీరాన్ని ఛిద్రం చేస్తే, వీటి నుండి వచ్చే పోస్టులు మనసును ధ్వంసం చేస్తాయి. వాడు మతాన్ని అడిగి మరీ కాల్చేస్తే, వీడు మానవత్వాన్ని మొలకెత్తకుండా కాల్చేయజూస్తున్నాడు. బయటకు వేర్వేరుగా కనిపించే ఈ ఉగ్రవాదులు నిజంగా వేరు కాదు. వారి లక్ష్యం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం, మత ఘర్షణలు పెట్టడం, ప్రజల ఐక్యతను చీల్చడం. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్ పెహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని దేశం యావత్తు నిరసించింది, బాధితులను తమ కుటుంబ సభ్యులుగా భావించి విలపించింది. మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశమంతటా ఒకే కంఠంతో ఉగ్రవాద చర్యలను ఖండించింది. గతంలో ఎన్నడూ లేనంతగా కాశ్మీర్ ప్రజలు కూడా ఈ అమానుష కాండను తీవ్రంగా వ్యతిరేకించారు. అందరికంటే ముందుగా అక్కడ బంద్ పాటించారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలను అక్కున చేర్చుకున్నారు, మనో ధైర్యాన్ని ఇచ్చారు, తక్షణ సపర్యలు చేశారు. గాయపడిన వారిని కిలో మీటర్ల కొద్దీ మోసుకు వచ్చారు. చనిపోయినవారికి మార్చురీ వద్ద ఏర్పాట్లు చేసి శోక హృదయాలతో సాగనంపారు. బాధితులకు ఆశ్రయం ఇచ్చారు. కలిగిన దాంట్లోనే భోజనాలు పెట్టారు. ఉచితంగా ఆటో, ట్యాక్సీల్లో రైల్వేస్టేషన్, విమానాశ్రయాలకు చేర్చారు. ఇలాంటి కొన్ని సంఘటనలు సోషల్ మీడియా ద్వారా బయట ప్రపంచానికి తెలిశాయి. బయటకు రాని, రికార్డు కాని అనేక రూపాల్లో స్థానికులు మతం, కులం, ప్రాంతం బట్టి కాకుండా సాటి మనుషులుగా, తమ అతిథులుగా అనుకుని స్పందించారు. మానవత్వంతో, భారతీయులమనే భావనతో చేశారు. వారికి తెలుసు ఉగ్రవాదానికి భిన్నంగా ప్రవర్తించినా, విమర్శించినా జరిగే పరిణామాలు ఏమిటో వారికి అనుభవంలో చాలా తెలుసు, అయినా ఎందుకు స్పందించారు. మేము వారు వేరువేరు, మతం చాటున ఒకే తీరుగా చూడద్దొండి అంటూ పర్యాటకులను వేడుకున్నారు. మనమంతా భారతీయులం అని గొంతెత్తి చాటారు. ఆయుధాలు కలిగిన ఉన్మాదులతో తలపడితే ఏం జరుగుతుందో తెలిసి కూడా సయ్యద్ ఆదిల్ షా ను ఆత్మార్పణకు సిద్ధపడేలా చేసింది%ొ%ఒకవైపు కాల్పులు జరుగుతుంటే గాయపడిన పిల్లవాడిని 11 కి.మీటర్లకు పైగా వీపున మోసుకుంటూ హుస్సేన్‌ను ఆ కొండల్లో నడిచేలా చేసింది%ొ% నిజమైన మానవత్వం, అదే నిజమైన భారతీయత. కళ్ళ ముందు తమ వారిని కోల్పోయి దుఃఖంలో వున్నవారికి ఈ దృశ్యాలు ఎక్కడో జీవితం పట్ల, దేశం పట్ల ప్రేమను, నమ్మకాన్ని నిలిపాయి. అందుకే ఇళ్ళకు తిరిగివచ్చిన బాధితుల్లో ఏ ఒక్కరూ కూడా స్థానిక ముస్లింలను ఒక్క మాట అనకపోగా వారిని అనేక విధాలుగా మెచ్చుకున్నారు. ఇదే దేశంలోని సామాజిక మాధ్యమాల ముష్కరులకు కోపం తెప్పించింది. ఈ దాడులను ఆధారంగా చేసుకుని హిందూ, ముస్లిం మత ఘర్షణలు పెట్టాలనుకునే వారు విచక్షణ కోల్పోయేలా చేసింది. భర్తలను, తండ్రులను, అన్నలను కోల్పోయిన బాధితులంతా ఉగ్రవాదుల దుర్మార్గాలతో పాటు దేశీయ ముస్లింల మీద ఏదో రూపంలో విరుచుకుపడాలని భావించిన ఉన్మాదుల ఆగ్రహానికి కారణమైంది. హిమాన్షి ఏం మాట్లాడింది! "నా భర్త ఎక్కడున్నా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని%ొ%దేశం మొత్తం అతని కోసం ప్రార్థించాలని%ొ%నేను కోరుకుంటున్నాను. ముస్లింలు లేదా కాశ్మీరీలను ప్రజలు వ్యతిరేకించాలని మేం కోరుకోవడంలేదు. మాకు శాంతి కావాలి, శాంతి మాత్రమే కావాలి. అయితే మాకు న్యాయం కావాలి". ఈ వాఖ్యలు చేసిన ఆమెలో ఎంతటి స్థిరచిత్తం వుందో, ఎంతటి విజ్ఞత వుందో మెదడు వున్న ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసింది. తమ ఆయుష్షు కూడా పోసుకుని నూరేళ్ళు బతకమని ఎన్ని హృదయాలు దీవించాయో! ఈ ఆణిముత్యాలు కొందరికి రుచించలేదు. ద్వేషంతో ఊగిపోయే కషాయ నెటిజన్లు ఆమెపై విరుచకు పడ్డారు. హిమాన్షి జెఎన్‌యు లో చదివిందని, తన భర్త మరణాన్ని సామాజిక, రాజకీయ నిచ్చెన ఎక్కడానికి ఒక అవకాశంగా చేసుకొని ఇలాంటి శాంతి సందేశాలు ఇస్తుందని, కాశ్మీరు హనీమూన్ 'ఆమె ఏర్పాటు చేసిందని' ప్రభుత్వం ఇచ్చే పరిహారం, పెన్షన్ ఆమెకు ఇవ్వకూడదని, ఆమెకు ముస్లిం స్నేహితులు వున్నారని, 'ఆమె జాతి వ్యతిరేకి', 'వారి%ొ%సానుభూతిపరురాలు' అంటూ తమ చేతికి, నోటికి అడ్డూ అదుపు లేకుండా పోస్టులు పెడుతున్నారు. ఈ దుర్మార్గంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ స్పందించారు. ఇలాంటి పోస్టులు వెంటనే ఆపండి, మహిళకు తన అభిప్రాయాలు, ఆలోచనలు చెప్పే హక్కును కాలరాస్తారా? అంటూ ప్రశ్నించారు.

# కబంధ హస్తంలో కత్వచెరువు




**కబ్జాలతో కుంచించుకు పోతున్న కత్వచెరువు. కాపాడేదెవరు..?**

**బడా నిర్మాణ సంస్థ ఎన్ ఓ సి పేరుతో కత్వచెరువు ఒక్క ఎకరం భూమికి ఎసరు..**

**రెవెన్యూ అధికారులు సమచారం ఇచ్చిన పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు..**

**మీడియా వివరణ : కోసం ఫోన్ చేసిన ఫోన్లు ఎత్తని ఇరిగేషన్ అధికారి ఏ.ఇ.**

**సమయ్యాలొపమా...పరోక్ష సహకారమా..**




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి మల్లంపేట కత్వచెరువు కబ్జాలతో కుంచించుకుపోతుంది, ఇప్పటికే సర్వే నంబర్ 575,576 వైపు పట్టాల ముసుగులో కబ్జారాయిల్లు ప్లాట్లు వేసి సుమారు మూడు ఎకరాలకు పైగా ఆక్రమించి సొమ్ము చేసుకోగా,సర్వే నంబర్ 641,643,644 బఫర్ జోన్ లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో మట్టిని నింపి ప్లాట్ల విక్రయాలకు శ్రీకారంచుట్టారు, సర్వే నంబర్ 570,.ఎన్‌ఓసి లో 571.లో ఓ బడా నిర్మాణ సంస్థ ఎన్‌ఓసి పేరుతో ఒక్క ఎకరం భూమికి స్కెచ్ వేసి ఎఫ్ టి ఎల్ లో మట్టిని నింపి కబ్జాకు తెరలేపారు,లేక్ ఐడి 2830 కత్వచేరువు విస్తీర్ణం 132 ఎకరాలు ఇప్పటికే 20 ఎకరాలకు పైగా కబ్జాకు గురైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి లక్ష్మీ శ్రీనివాస నిర్మాణ సంస్థ విల్లాల పేరుతో సుమారు ఎనిమిది ఎకరాలకు పైగా ఆక్రమించి విల్లాలు నిర్మించడంతో గుర్తించి హైడ్రా అధికారులు 11 విల్లాలను నేలమట్టం చేశారు,హైడ్రా పేరుతో చెరువులు,కుంటల పరిరక్షణ కు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుండగా,ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు పరోక్షంగా సహకరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారన్న విమర్శలు బలంగా.వినిపిస్తున్నాయి,ఓ బడా నిర్మాణ సంస్థ ఇరిగేషన్ అధికారులను మ్యానేజ్ చేసి సర్వే నంబర్ 571 ఎఫ్ టి ఎల్ లో సుమారు ఎకరం భూమికి ఎన్ ఓ సి పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి,

## నిర్మాణదారులకు అనుకూలంగా కో ఆర్డినెట్స్ మార్పు..

చెరువులు,కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వ హైడ్రా పేరుతో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు తీరు మారడంలేదు,బౌరంపేట రామోజీ కుంటలో ఓ బడా నిర్మాణ సంస్థకు కో ఆర్డినెట్స్ మార్చి ఎన్‌ఓసి జారీచేయగా అప్పట్లో ఇరిగేషన్ అధికారుల తీరుపై పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి,కత్వచేరువు కో ఆర్డినెట్ పాయింట్స్ 45,48,50,51,52,53 లలోని సర్వే నంబర్ 571 ఎఫ్ టి ఎల్ లో ఉన్నట్లు స్పష్టంగా కనబడుతున్నా ఇరిగేషన్ అధికారులు ఎన్‌ఓసి జారీచేయడం విమర్శలకు తావిస్తుంది,కాసులకు కక్కుర్తి పడుతున్న ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే పేరుతో బడా నిర్మాణ సంస్థలకు అనుకూలంగా కో ఆర్డినెట్స్ మారుస్తూ ఎన్ ఓ సి లు జారీచేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

## సమన్వయలోపమా..సహకారమా..

ఇరిగేషన్, రెవెన్యూ ఇరిగేషన్.అధికారి మీడియా ఫోన్లు చేసిన ఫోన్లు ఎత్తరు అధికారుల సమన్వయలోపంతో అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, కత్వచేరువు ఎఫ్ టి ఎల్ కబ్జాపై స్థానిక తహశీల్దార్ ను వివరణ కోరగా కబ్జా విషయం మా దృష్టిలో ఉందన్నారు,ఇప్పటికే ఇరిగేషన్ అధికారులకు సమాచామన్నారు,స్పందన లేదన్నారు,కత్వచేరువు కబ్జాపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ప్లే ఆఫ్స్‌కు ముంబయి కష్టమేనా?

అక్షిత ప్రతినిధి :

ఐపీఎల్?లో వరుస విజయాలతో జోరుమీదున్న ముంబయి ఇండియన్స్?కు బ్రేక్ పడింది. మంగళవారం వాంఖడే వేదికగా గుజరాత్?తో జరిగిన మ్యాచ్?లో ముంబయి ఓడిపోయింది. ఉత్కంఠ బరిత మ్యాచ్?లో గుజరాత్ డక్? వర్త్ లూయిస్ ప్రకారం 3 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్?లోకి దూసుకెళ్లగా, ముంబయి నాలుగో స్థానానికి పడిపోయి ప్లే ఆఫ్స అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ సీజన్?ను పేలవంగా ఆరంభించిన ఉన్నట్లుండి ఫామ్‌ను అందుకుని, వరుసగా ఆరు విజయాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది. అదే ఊపులో గుజరాత్?పైనా నెగ్గి, ప్లే ఆఫ్స అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భావించింది. కానీ సొంతగడ్డపై ముంబయికి షాక్ తగిలింది. దీంతో ముంబయి ఖాతాలో 12 మ్యాచ్?ల్లో 7 విజయాలతో 14 పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సమీకణాలు మారిపోయాయి. అధికారికంగా ఏ జట్టు కూడా క్వాలిఫై అవ్వలేదు. ముంబయి ఇండియన్స్ ఐపీఎల్–18లో మరో రెండు లీగ్ మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. మే 11న పంజాబ్ కింగ్స్, మే 15న దిల్లీ క్యాపిటల్స్?తో తలపడనుంది. ఇందులో దిల్లీతో మ్యాచ్? సొంత వేదిక వాంఖడేలో ఆడడనుండడం కలిసొచ్చే అంశం. ఈ రెండు మ్యాచ్?ల్లోనూ విజయం సాధిస్తే ముంబయి ఖాతాలో 18 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఈజీగా ప్లే ఆఫ్స్?కు వెళ్లిపోవచ్చు.పంజాబ్, దిల్లీ కుడా ప్లే ఆఫ్స్? రేసులో ఉన్నందున మ్యాచ్?లు అంత ఈజీగా ఉండకపోవచ్చు. వాళ్లు కూడా విజయం కోసం బలమైన జట్టుతోనే దిగుతారు. అయితే ఈ రెండింట్లో ఒక మ్యాచ్?లో ఓడినా ముంబయికి ప్లే ఆఫ్స అవకాశాలు ఉంటాయి. అదే రెండు మ్యాచ్?ల్లోనూ ఓడితే కాస్త కష్టమవుతుంది. కానీ, అసాధ్యమేమీ కాదు. మెరుగైన రన్?రైట్ ఉన్న కారణంగా ముంబయి 14 పాయింట్లతోనూ క్వాలిఫై అయ్యే ఛాన్స్ ఉంటుంది. కానీ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు, ఓ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స బెర్త్ ఖరారు చేసుకోలేదు. గుజరాత్ (16 పాయింట్లు) మెరుగైన రన్?రేట్ వల్ల టాప్?లో ఉండగా, ఆర్సీబీ (16), పంజాబ్ (15) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నింటికి ఇంకా మూడు మ్యాచ్?లు మిగిలి ఉండడం కలిసొచ్చే అంశం.



## 'ఆపరేషన్ సిందూర్' ఐపీఎల్?పై చూపనుందా?

అక్షిత ప్రతినిధి :

2025 ఐపీఎల్ సీజన్ సజావుగా సాగిపోతోంది. ఉత్కంఠ భరిత మ్యాచ్?లు, కళ్లు చెదిరే సిక్స్?లతో ఆటగాళ్లు ప్రేక్షకులకు మజానిస్తున్నారు. ఈ సీజన్?లో ఇప్పటికే 56 మ్యాచ్?లు ముగిశాయి. మరో 18 మ్యాచ్?లు జరగాల్సి ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ మే 25 దాకా జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ తాజాగా జరిపిన దాడి, ఐపీఎల్? షెడ్యూల్?పై ప్రభావం చూపనుందని ప్రచారం సాగుతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం అర్ధరాత్రి 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్? ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడి చేసింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్?లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడితో విరుచుకుపడింది. దీంతో ప్రస్తుతం భారత్– పాకిస్థాన్ మధ్య టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ నిర్వహించడం కష్టమేనని, విదేశీ ప్లేయర్లను తమతమ క్రికెట్ బోర్డులు వెనక్కి రమ్మంటాయేమో? అని అభిమానుల్లో సందేహాలు తలెత్తుతున్నాయి. దీనిపై బీసీసీఐ స్పందించింది. ఈ సందేహాలపై క్లారిటీ ఇచ్చింది.దేశంలోని ప్రస్తుత పరిస్థితులను బీసీసీఐ గమనిస్తుందని బోర్డు మెంబర్ చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్' ఇంపాక్ట్ ఐపీఎల్?పై ఉండదని స్పష్టం చేశారు. టోర్నీ యథావిధిగా సాగుతుందని బుధవారం ఉదయం వెల్లడించారు. 'ఐపీఎల్ షెడ్యూల్?పై 'ఆపరేషన్ సిందూర్' ప్రభావం లేదు. భారత్?లో ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీకి బ్రేక్ పడే ఛాన్స్ లేదు. పరిస్థితులు కఠినంగా మారితే అప్పుడు నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతానికైతే అంతా షెడ్యూల్ ప్రకారమే జరుగుతుంది' అని బుధవారం బీసీసీఐ మెంబర్ ఒకరు మీడియాకు చెప్పారు. భారత్ కాకుండా వేరే దేశంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే, విదేశీ క్రికెట్ బోర్డులు వెంటనే తమ క్రికెటర్లను వెనక్కి పిలిపించుకునేవి. కానీ, భారత్‌లో భద్రతా పరంగా ఇబ్బంది ఉండదని ఆ బోర్డు పెద్దలకు కూడా తెలుసునని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ విషయంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించారు. ఇప్పటివరకు విదేశీ క్రికెటర్లు ఎవరూ తమ భద్రతపై ఆందోళన చెందలేదని పేర్కొన్నారు. కాగా, భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై యావత్ దేశమంతా భద్రతా దళాలపై ప్రశంసలు కురిపిస్తోంది.

# గృహ రుణాలపై బీవోబీ శుభవార్త

## వడ్డీరేట్లను 40 బేసిస్ పాయింట్లు తగ్గించిన బ్యాంక్
## కొత్త రుణాలు 8 శాతం వార్షిక వడ్డీతో ప్రారంభం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) గృహ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీరేటును ఒకేసారి 40 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు నిర్ణయం తీసుకున్నది. ఈ తగ్గింపు కొత్తగా గృహ రుణాలు తీసుకునేవారికి వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో వేతన జీవులు తీసుకునే రూ.15 లక్షలకు పైగా గృహ రుణాలపై వడ్డీరేటు 8 శాతంతో ప్రారంభంకానున్నాయి. గరిష్ఠంగా 9.50 శాతం వసూలు చేస్తున్నట్టు పేర్కొంది. వారి క్రెడిట్ స్కోర్ ఆధారంగా వడ్డీరేట్లను నిర్ణయించనున్నట్టు, అలాగే ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఫీజులపై డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఇప్పటికే బ్యాంక్ రెపో రేటుతో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును తగ్గించిన విషయం తెలిసిందే.అలాగే మహిళా రుణగ్రహీతలకు 5 బేసిస్ పాయింట్ల రాయితీని కల్పిస్తున్న బ్యాంక్..40 ఏండ్ల లోపు మహిళలు తీసుకునే గృహ రుణాలు, లోన్ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వారికి 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు బీవోబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలియర్ తెలిపారు.

గృహాలు కొనుగోలు చేసేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అలాగే గత నెలలో మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని కూడా సవరించింది. ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.15 శాతానికి, ఏడాది రుణాలపై 9 శాతంగా నిర్ణయించింది. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్‌లు గృహ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించాయి.

## బ్యాంక్ లాభం రూ.5,048 కోట్లు

బీవోబీ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.5,048 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,886 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం 3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.33,775 కోట్ల నుంచి రూ.35,852 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.92 శాతం నుంచి 2.26 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ 0.68 శాతం నుంచి 0.58 శాతానికి దిగొచ్చాయి. మరోవైపు, 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,38,089 కోట్ల ఆదాయంపై రూ.19,581 కోట్ల నికర లాభాన్ని గడించింది. అలాగే గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.8.35 డివిడెండ్‌ను బ్యాంక్ బోర్డు ప్రతిపాదించింది. నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో బ్యాంక్ షేరు కుప్పకూలింది. మార్కెట్ ముగిసే సమయానికి 10.27 శాతం తగ్గి రూ.223.65 వద్ద ముగిసింది. దీంతో బ్యాంక్ మార్కెట్ విలువ రూ.13,238.68 కోట్లు కరిగిపోయి రూ.1,15,657.52 కోట్లుగా నమోదైంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## భారత వృద్ధిరేటుకు కత్తెర్లు

**జీడీపీ అంచనాలను వరుసగా తగ్గిస్తున్న రేటింగ్ ఏజెన్సీలు**

**మొన్న ఎస్అండ్‌పీ.. నేడు మూడీస్**

**ఈసారి 6.3 శాతంగానే..**

ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న భారత్–పాక్ ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ, మే 6: దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాలకు వరుస కత్తెర్లు పడుతున్నాయి. ఇటీవలే ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పీ.. తమ గత అంచనాలను సవరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ కూడా అదే బాటలో నడిచింది. ఈ సంవత్సరం (2025) భారత జీడీపీ వృద్ధిరేటు 6.3 శాతానికే పరిమితం కావచ్చని మంగళవారం మూడీస్ రేటింగ్స్ అభిప్రాయపడింది. మునుపు ఇది 6.5 శాతంగా ఉండటం గమనార్హం. ఇక ఎస్అండ్‌పీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) దేశ వృద్ధిరేటును 6.3 శాతానికి కుదించింది. మునుపు 6.5 శాతంగా అంచనా వేసిన సంగతి విదితమే.

### అమెరికా దెబ్బ

అమెరికా విధానాల్లో అనిశ్చితి, వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలోనే భారత జీడీపీ వృద్ధి అంచనాలకు కోత పెడుతున్నట్టు మూడీస్ వెల్లడించింది. ఈ నెలకుగాను తమ 'అంతర్జాతీయ స్థూల ఆర్థిక ముఖచిత్రం 2025–26'లో భౌగోళిక, రాజకీయ ఒత్తిళ్లు (భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతలు వంటివి) కూడా వృద్ధిని అడ్డుకుంటున్నట్టు మూడీస్ చెప్పింది. ముఖ్యంగా పాక్‌తో యుద్ధం ఉంటుందన్న అంచనాల నడుమ మదుపరులు, వ్యాపారుల వ్యయాలు పెరిగే వీలున్నదంటూ హెచ్చరించింది. ఇదే జరిగితే దేశ జీడీపీ వృద్ధి మరింత పతనం కావచ్చన్న హెచ్చరికలున్నాయి. ఇక వచ్చే ఏడాదికి (2026)గాను భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను ఇప్పటికైతే యథాతథంగా 6.5 శాతంగానే మూడీస్ ఉంచింది.

### మున్ముందూ వడ్డీరేట్ల కోతలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లను ఇంకా తగ్గించే అవకాశాలున్నాయని, ఇది దేశ జీడీపీ వృద్ధిరేటు పెరుగుదలకు దోహదపడగలదని మూడీస్ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఏడాదికిగాను 1.8 శాతం నుంచి 1.5 శాతానికి పరిమితం చేసింది.

# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

## హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు

## ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# నేరాల నియంత్రణలో సమర్థవంత సేవలు అందించండి

## వాడపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





**మిర్యాలగూడ /దామరచర్ల :**

బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ వారికి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ సబ్ డివిజన్ వాడపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది యొక్క పని తీరు, పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని, స్టేషన్ రైటర్, లాకప్, ఎస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు సత్వర నాయం జరిగే విధంగా పనిచేయాలన్నారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. అలాగే గ్రామ పోలీసు అధికారులు ప్రతి రోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకం అవుతూ కొత్త వ్యక్తుల కదలికలు,సైబర్ నేరాలపట్ల అవగాహన సి.సి.టి.వి ల ప్రాముఖ్యత పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేరాల నియంత్రణ అదుపుకు కృషి చేయాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి,పగలు గస్తీ నిర్వహించాలని అన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమ గాంజా, పీడియస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలపైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట మిర్యాలగూడ డిఎస్పి కే. రాజశేఖర రాజు,రూరల్ సి.ఐ పి.యన్.డి ప్రసాద్, వాడపల్లి యస్. ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# మండల- గ్రామ శాఖ అధ్యక్షుల నియామక పత్రాల సేకరణ

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చేర్యాల పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల, నియామకము గురించి (చేర్యాల, కొమురవెల్లి మద్దూరు, దూలిమిట్ట) మండలాల, గ్రామ శాఖ అధ్యక్షుల కొరకు అప్లికేషన్ దరఖాస్తులు చేసుకోవడం జరుగుతుంది. దరఖాస్తు తో కూడిన బయోడేటా ఫారం ఇవ్వగలరని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం తెలిపారు. బుధవారం రోజు నుండి దరఖాస్తు ఫారాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందిగా రాకేష్ కృష్ణన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి అందె నాని బాబు, కొలుపుల యాదగిరి, బైతి శీను, గదరాజు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ అసోసియేన్ ఆధ్వర్యంలో సంబరాలు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: పాక్ ఆక్రమిత కాశ్మీర్లో ఏర్పాటు చేసుకున్న ఉగ్రవాదుల స్థావరాలపై ఆపరేషన్ సింధూరం పేరుతో సైనిక చర్య చేపట్టినందుకు గాను, బుధవారం చేర్యాల పట్టణ ఛత్రపతి శివాజీ మహరాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొదట స్థానిక శివాజీ విగ్రహ వద్ద జాతీయ జెండాల ప్రదర్శనతో బాణసంచా కాల్చి సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొంగరం జితేందర్ రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, రాళ్ల బండి చందు, మలిపెద్ది బాల్ లింగం, దేశపతి చైతన్య, తాళ్లపల్లి రాజు, పూసనాల వీరేశం, యాంసాని శివకుమార్, బచ్చు మురళి తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఖమ్మంలో మెడికల్ కళాశాలకు భవనాలకు శంకుస్థాపన

## -35 ఎకరాలు 166 కోట్లు తో భవనాల నిర్మాణం

## -కార్పొరేట్ తరహా హంగులతో కొత్త భవనాలు




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైద్య విద్యకు మహర్దశ పట్టనుంది. ఖమ్మం మెడికల్ కళాశాలకు అత్యాధునిక హంగుల తో కార్పొరేట్ తరహాలో కొత్త భవనాలకు గురువారం అమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా భూమి పూజ మహోత్సవం నిర్వహించనున్నారు. పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహించనున్న మెడికల్ కళాశాల ప్రస్తుతం చాలీచాలని భవనాలలో తరగతులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం మెడికల్ కళాశాలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రఘునాథపాలెం మండలం బల్లేపల్లి శివారులో 35.03 ఎకరాలలో 166 కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాల నూతన భవనాలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారు. ఈ నూతన శంకుస్థాపన వేడుకలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

**భవిష్యత్తు అవసరాల దృష్ట్యా...**

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న ఖమ్మం మెడికల్ కళాశాల మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతంగా అత్యాధునికంగా ఉండాలని మంత్రి తుమ్మల సంకల్పం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు చేశారు. కార్పొరేట్ వైద్య కళాశాలలను తలదన్నేలా నిర్మాణం చేపట్టేందుకు మంత్రి తుమ్మల కంకణం కట్టుకున్నారు. పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం ఏర్పాటు, ఇతర అవకాశాలకు అనుగుణంగా దీనిని అత్యాధునిక వసతులతో రూపకల్పన చేశారు.

**పేద విద్యార్థులకు వరం**

మెడికల్ విద్య శ్రీమంతులకు మాత్రమే అవకాశం ఉండేది. కానీ ఖమ్మంలో ప్రభుత్వం ఆసుపత్రికి అనుసంధానంగా ఉన్న వైద్య కళాశాల ప్రతిభ గల పేద విద్యార్థులకు వరంగా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో అత్యుత్తమ అధ్యాపకులతో కార్పొరేట్ కు దీటుగా నిర్మించేలా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అభివృద్ధి అనే మంత్రాన్ని మంత్రి పదవితో ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా అవిశ్రాంతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి మంత్రి తుమ్మల కృషి చేస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఏజెన్సీ గిరిజనులకు వైద్య మరింత చేరువ చేసేలా చర్యలు చేపడుతున్నారు.

# అన్నారంలో ఆయిల్ పామ్‌పై రైతులకు అవగాహన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించే సమావేశాన్ని నల్లగొండ పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ పామ్ యొక్క ప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ డా. కె. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంట రైతు ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచే పంట అన్నారు. ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ. 1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 40-50 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా, 2.5 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణలోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తోందని అందులో ముఖ్యంగా బిందు సేద్యంకై సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, బిసిలకు 90%, ఓసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరాలకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితిని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటితో పాటు మొక్కల కొనుగోలుపై ప్రభుత్వం సబ్సిడీనీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోందన్నారు. రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని ఆయన సూచించారు. ఏరియా ఆఫీసర్ సుధాకర్ ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ మంజునాథ్, రాజు గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు కాంత రెడ్డి, పిచ్చయ్య, వినోద్ రెడ్డి పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసర పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. సమావేశంతో గ్రామ రైతుల్లో మంచి స్పందన వచ్చింది.

# ఘనంగా అగ్గిపిడుగు అల్లూరి వర్ధంతి

**నేరేడు చెర్ల అక్షిత ప్రతినిధి.**

తెల్లదొరలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి జరుపుకుంటున్నామని మన్యం ప్రజల జీవన స్థితిగతులను చూసి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విప్లవం మొదలు పెట్టారని అమాయకులైన మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్య పరచి తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రగిలించి వారి గుండెల్లో నిద్రపోయాడని, తెలుగు రాష్ట్రాల్లో విప్లవ శంఖం పూరించిన తొలి తెలుగు వీరుడు ఆంధ్ర శ్రీ అల్లూరి సీతారామరాజు అని ఆయన గుర్తు చేసుకున్నారు. బ్రిటిష్ పాలకుల అకృత్యాలను ఎండగట్టి, బ్రిటిష్ వారు ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని సింహ గర్జన చేసి 27 సంవత్సరాల నిండు యవ్వనంలో భరతమాత స్వేచ్ఛ స్వతంత్ర కోసం విలువైన తన ప్రాణాలను త్యాగం చేశాడని, నేడు భారతదేశంలో ఉన్న ప్రతి యువకుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆ మహనీయులు బాటలో ప్రయాణించి వారు చేసిన త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర ఫలాలు కొంతమంది బడా కాంట్రాక్టర్లకు...కార్పొరేషన్ శక్తులకు నేటి పాలకులు ధారపోస్తున్నారనే విషయాన్ని తెలియజెప్పాలని, ఆ మహనీయుల త్యాగంతో ఏర్పడ్డ ఈ స్వతంత్ర భారతాన్ని మళ్ళీ కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు నల్ల చట్టాలు చేస్తూ, మరోపక్క పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసి నాలుగు కోడ్ లుగా విభజించారని, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి కార్మిక నాయకుడు అనగంటి మీనయ్య ఎర్రమళ్ళ శ్రీనివాస్, పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్







జయహో భారత్

మా బతుకు మేం బతుకుతాం
మాదేదో మాకు పంచమని
నయవంచనతో భారతాంబ దేహం
ముక్కలుగా ఖండించినపుడు
మీ కుటిల బుద్ధి నాడు పసిగట్టలేక
పోయాం!

తాగడానికి నీళ్లిచ్చి దాహం తీర్చాం
సాగు భూమిచ్చి ఆకలి మంట చల్లార్చాం
అత్యవసరాలకు ఆదుకున్నాం
చేసిన పెను గాయాల్ని భరించాం..!
మీ మనో సర్పాల విష కోరలతో
అప్పుడప్పుడు కాటేస్తున్నా సహించాం..!

దాయాది దేశ ముష్కర సమూహం
కరడుగట్టిన మతోన్మాద విషం చిమ్ముతూ
మానవత్వం సమాధి చేసే క్రూరత్వం
కుటిల కవ్వింపుల వికృత రాక్షసత్వం..!

హే పరమాత్మా..!
శాంతి ప్రేమ దయ సహనం త్యాగం
ఒళ్ళంతా నింపుకున్న భారతీయులం
పడుకున్నపుడు ధ్యానం
మేల్కొన్నపుడు దైవ నామ స్మరణం
అనవరతం చింతన చేసే భగవద్భక్తులం..

నానాటికీ బోధపడుతుంది గీతామృతం
యావత్ జాతి జాగృతమయ్యే వైనం
యుగ యుగాన ధర్మ సంస్థాపన కోసం
లెక్కకు మించి పాపం పండిన తరుణం
ముష్కరులకు తప్పదన్నావు మరణం!

యుద్ధ మేఘం కమ్మినపుడు
ఎప్పటికైనా వర్షించక మానదు!
దీనజనుల కన్నీటిని తుడవక తప్పదు!
పహల్గాం రగిల్చిన మానని నెత్తుటి గాయం
ప్రతీకార కలియుగ కురుక్షేత్రం ఆరంభం!

నా తల్లుల నుదుటి సింధూరం
చెరిపిన ఉగ్రవాద పిశాచీ! (ఛీ.. ఛీ)
అర్ధరాత్రి ఆపరేషన్ సింధూర్
తీవ్రవాదుల పాలిట కాళరాత్రి!
త్రివిధ దళ జవాన్లారా! సెల్యూట్!
గురిచూసి శత్రువును మట్టి కరిపించే
విజయం!



(ఆపరేషన్ సింధూర్ సందర్భంగా..)


**నాశబోయిన నరసింహ**
( నాన కవి ),
ఆరోగ్య విస్తరణ అధికారి,
8555010108

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com
సినిమా
CINEMA



# సింగిల్‌గానే ఉన్నా!

'కెరీర్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. జయాపజయాలు మన చేతిలో ఉండవు. ప్రయత్నించడం వరకే మన పని. ఫలితంతో సంబంధం లేకుండా వృత్తిని ప్రేమిస్తూ ముందుకు వెళ్తున్నా' అని చెప్పింది కథానాయిక కేతిక శర్మ. ఈ భామ శ్రీవిష్ణుతో కలిసి నటించిన తాజా చిత్రం 'సింగిల్' ఈ నెల 9న విడుదలకానుంది. గీతా ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్‌రాజు దర్శకుడు. ఈ సందర్భంగా మంగళవారం కేతిక శర్మ విలేకరులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను పూర్వ అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తను ప్రాక్టికల్‌గా ఆలోచించే స్వతంత్ర భావాలు గల యువతి అని చెప్పింది. ఆద్యంతం చక్కటి వినోదంతో సాగే ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని, హృదయాన్ని తాకే ఎమోషన్స్ కూడా ఉంటాయని తెలిపింది.



# వింటేజ్ ఇళయరాజా మ్యాజిక్

రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'షష్టి పూర్తి'. పవన్‌ప్రభ దర్శకుడు. రూపేష్, ఆకాంక్ష సింగ్ నాయకానాయికలుగా నటించారు. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మించారు. ఈ సినిమాను ఈ నెల 30న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఎన్నో ప్రత్యేకతల సమాహారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, 'లేడీస్ టైలర్' విడుదలైన 38 ఏళ్ల తర్వాత రాజేంద్రప్రసాద్, అర్చన కలిసి నటించడం, ఆస్కార్ గ్రహీత ఎం.ఎం.కీరవాణి తొలిసారి మేస్ట్రో ఇళయరాజా స్వర సారథ్యంలో పాట పాడటం సినిమాకు ప్రధానాకర్షణలుగా నిలిచాయని దర్శకుడు తెలిపారు. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలకు శ్రోతల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, వింటేజ్ ఇళయరాజా మ్యూజిక్ విన్న ఫీల్ ఉందనే ప్రశంసలొస్తున్నాయని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: రామ్, సంగీతం: మాస్ట్రో ఇళయరాజా, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: పవన్‌ప్రభ.





# అలనాటి 'కాంత'

దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. 1950 మద్రాస్ నేపథ్య కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మంగళవారం కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పుట్టిన రోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 1950ల నాటి క్లాసిక్ రెట్రో లుక్‌తో పోస్టర్ ఆకట్టుకుంటున్నది. వినూత్నమైన పీరియాడిక్ కథాంశమిదని, నాటి ప్రజల జీవితానికి అద్దం పడుతుందని, భాగ్యశ్రీ బోర్సే పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఝను చంతర్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్, దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్.

# హైదరాబాదీలు అప్యాయతను పంచుతారు : మిస్ ఇండియా నందిని గుప్తా


హైదరాబాదీలు ఆప్యాయతను పంచుతారని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరుగనున్న విషయం తెలిసిందే. వివిధ దేశాల నుంచి వచ్చే అందాల భామల కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో పోటీల నిర్వహణపై హైటెక్ సిటీలో ప్రభుత్వం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మిస్ ఇండియా నందిని గుప్తా మాట్లాడారు.











# నిర్మాత కష్టాలేమిటో తెలిసొచ్చాయి!

'నటిగా 15 ఏళ్ల కెరీర్ పూర్తయింది. ఈ ప్రయాణంలో ఎంతో మంది అభిమానాన్ని సంపాదించుకున్నా. అయినా ఇంకా ఏదో చేయాలనే తపన నన్ను వెంటాడేది. ఇండస్ట్రీలో ఇంత అనుభవం ఉంది కాదా అనే ధీమాతో నిర్మాతగా మారాను' అని చెప్పారు అగ్ర కథానాయిక సమంత. ట్రా లా లా పేరుతో నూతన నిర్మాణ సంస్థను ప్రారంభించిన ఆమె తొలి ప్రయత్నంగా తెరకెక్కించిన 'శుభం' చిత్రం ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఫరియా ఇలా మాట్లాడేసింది ఏంటి.. పవన్‌తో డేటింగ్, ఆయనతో మ్యారేజ్

జాతిరత్నాలు సినిమాతో చిట్టిగా తెలుగు ప్రేక్షకులకి దగ్గరైన అందాల ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా. ఆరుడగుల బుల్లెట్టు మాదిరిగా ఉండే ఈ అమ్మడు సొగసు, మేని విరుపులతో కుర్రాళ్ళకి కంటిపై కునుకు లేకుండా చేస్తుంటుంది. నటించిన తొలి చిత్రంలోనే తనదైన అందం ప్రతిభతో మెప్పించిన ఫరియా అబ్దుల్లా.. 'జాతి రత్నాలు'లో చిట్టి పాత్రతో హృదయాలను గెలుచుకుంది. ఇటీవల సినిమాలతో పెద్దగా అలరించని ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో మాత్రం తెగ సందడి చేస్తుంటుంది. తన అందచందాలతో కుర్రాళ్ల మైండ్ బ్లాక్ చేస్తుంది.

# భూమిన్నోళ్లు ఫార్మర్ కార్డును పొందాలి ..కిషోర్ నాయక్

**వేములపల్లి, అక్షిత న్యూస్ :**



భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఫార్మర్ కార్డును పొందాలని వేములపల్లి వ్యవసాయాధికారి రామావత్ కిషోర్ నాయక్ తెలిపారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కొత్తగా 11 అంకెల గల ఫార్మర్ రిజిస్టర్ కోసం( రైతు గుర్తింపు కార్డు) అందుబాటులోకి తీసుకొచ్చిందని, అట్టి కార్డును పొందాలంటే ప్రతి ఒక్క రైతు తమ పట్టేదారు పాసుబుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానం అయినటువంటి మొబైల్ ఫోన్ తీసుకొని వచ్చి మండల కేంద్రంలో ఉన్నటువంటి రైతుకే రైతు వేదిక కేంద్రంలో నమోదు చేసుకొని రైతులు తమ తమ ఫార్మర్ కార్డును పొందగలరని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట వేములపల్లి ఏఈఓ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

## 26మంది మావోయిస్టుల హతం

**రాయపూర్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే–47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

# ఆరిజిన్స్ ఐవిఎఫ్ సెంటర్ ప్రారంభం

## –ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ తాత మధు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో నందు నూతనంగా ఏర్పాటుచేసిన ఆరిజిన్స్ ఐవిఎఫ్ సెంటర్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ దొండేటి అశ్వినీ కుమార్ చావా శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ విద్యార్థిని కల సాకారం

## నెరవేర్చిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

## మాడుగులపల్లి కేజీబీవీ విద్యార్థిని ప్రసన్నను తన సొంత ఖర్చులతో ఫ్లైట్లో విశాఖపట్నం పంపించనున్న జిల్లా కలెక్టర్

## 17న మాడుగుల పల్లి స్పెషలాఫీసర్ కే సునీతతో కలిసి ఫ్లైట్లో వైజాగ్ వెళ్లనున్న ప్రసన్న

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





బాలికా సాధికారతను సాధించే దిశగా జిల్లాలోని బాలికలను చదువు వైపు ప్రోత్సహిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తాను జిల్లా కలెక్టర్ గా నల్గొండ జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జిల్లాలోని పలు పాఠశాలలను, ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. అయితే జిల్లా కలెక్టర్ కేజిబివి ల సందర్శన సందర్భంగా విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించే విధంగా పలు రకాలుగా వారిని ప్రోత్సహించడం జరిగింది. వారి విషయ పరిజ్ఞానాన్ని, వారి ప్రతిభను, అన్ని విషయాలపై విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడి పరీక్షించడమే కాకుండా, ఆయా సబ్జెక్టులలో రాణించి మంచి మార్కులు తెచ్చుకునేలా ప్రోత్సహించడం జరిగింది. ఇందులో భాగంగానే కనగల్ కేజీబీవీని సందర్శించిన సమయంలో ఈ సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించే కేజీబీవీ విద్యార్థినిలను తన సొంత ఖర్చులతో ఫ్లైట్లో పంపిస్తానని విద్యార్థినిలకు మాట ఇవ్వడమే కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇచ్చారు .ఇచ్చిన మాటను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నిలబెట్టుకున్నారు. మాడుగులపల్లి కేజీబీవి విద్యార్థిని పుట్ల ప్రసన్న పదవ తరగతిలో 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి కె జి బివి లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తన సొంత ఖర్చులతో విద్యార్థిని ప్రసన్నను, మాడుగులపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కే. సునీతలను ఈ నెల 17 న విశాఖపట్నం పంపించనున్నారు. ఈనెల 19 వరకు వీరు విశాఖపట్టణంలో గడపనున్నారు. ఫ్లైట్ చార్జీలతో పాటు, అక్కడ వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను జిల్లా కలెక్టర్ సొంత ఖర్చులతో కల్పిస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఫ్లైట్ టికెట్లను బుధవారం తన ఛాంబర్ లో విద్యార్థినికి అందజేశారు. ఆడపిల్లలను చదువుకోమని ప్రోత్సహించడమే కాకుండా, సొంత ఖర్చుతో ఫ్లైట్ ఎక్కించి విశాఖపట్నం పంపిస్తున్నందుకుగాను విద్యార్థిని ప్రసన్న, కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కే. సునీతలు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కార్యక్రమంలో ఉన్నారు.

# యమహా షోరూమ్‌ను ప్రారంభించిన ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అందుబాటు ధరలలో బైక్ లు ఉంచాలని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కోరారు. బుధవారం మిర్యాలగూడ సాగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మున్నా యమహా షోరూమ్ నుఅంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులకు నచ్చిన విదంగా బైక్ లు అందుబాటులో ఉంచాలన్నారు. యువకులకు, మహిళలకు ఉపయోగించే విదంగా ద్విచక్ర వాహనాలు ఉండాలన్నారు. సరసమైన ధరలకు బైకులు ఇవ్వాలన్నారు. కొత్త టెక్నాలజీతో వాహనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో యమహా షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమోద్, కాంగ్రెస్ నాయకులు ముజ్జ రామకృష్ణ, తెలంగాణ సేల్స్ హెడ్ సత్యనారాయణ, కమలాకర్, నల్గొండ యమహా మెయిన్ బ్రాంచ్ హెడ్ హేమందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, పిసిసి మాజీ సభ్యులు పగిడి రామలింగయ్య యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి బాలు, చంద్రారెడ్డి, త్రిపురారం మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు నజీమ్, దేశిడి శేఖర్రెడ్డి, తలకొప్పుల సైదులు, ఎంఏ సలీం, అరిఫ్, కుందూరు నరసింహారెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు సమన్వయం కావాలి

## ధాన్యం నిల్వకు మిల్లర్స్ సహకరించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

## మిల్లర్లు ధాన్యం ఆన్ లోడింగ్ వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ, మే 7 అక్షిత ప్రతినిధి :**

ధాన్యం కొనుగోలు, నిల్వ చేసే విషయంలో ప్రభుత్వానికి రైస్ మిల్లర్స్ సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ భవనంలో బుధవారం జరిగిన రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మిల్లర్స్ అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు. సమావేశంలోనల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్–కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద దిగుమతి చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్స్ ను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్, తహసీల్దార్ సంతోష్ కిరణ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూధన్, బండారు కుశలయ్య, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరామన చౌదరి, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఘంట సంతోష్ రెడ్డిలు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం, 8 మే 2025 పేజీలు : 8


# డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

రూపాయి కూడా చెల్లించొద్దు .. కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## ఐకెపి సెంటర్‌ను తనిఖీ చేసిన ఎమ్మార్వో

వార్త 8లో



## లే అవుట్ అనుమతులు పక్కగా అమలు చేయాలి

వార్త 8లో

## భూ భారతితో సమస్యలకు చెక్

కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 3లో

## తరుగు తీయకుండా మిల్లులకు తరలింపేంటి ?

కేంద్రం ఇంచార్జ్‌కి షోకాజ్ నోటీస్ జారీ

కలెక్టర్ ఇలా త్రిపాఠి

వార్త 2లో





## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం.

వార్త 8లో

# డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు





## రూపాయి కూడా చెల్లించొద్దు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని లారీలలో మిల్లులకు తరలించే సమయంలో రైతులు ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రైతుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అకాల వర్షం వల్ల ధాన్యం తడిచిపోకుండా తక్షణమే కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం ,శాపల్లి శివారులో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇక్కడ లారీల సమస్య వల్ల ధాన్యం తరలించకపోవడంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షం వల్ల దాన్యం తడిచిందని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ఈ కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి లారీలు ఈ వారంలో ఎప్పుడు వచ్చాయని ? ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ నెల రెండు, ఐదో తేదీలలో లారీలు వచ్చాయని నిర్వాహకులు తెలుపగా, కాగా ఈనెల 2 న, తిరిగి 5 న కేంద్రం నుండి లారీలు ధాన్యాన్ని తరలించగా ఆ వివరాలు రికార్డులో పొందుపరచకపోవడంపై ఆమె వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ లారీలు వస్తున్నాయని, లారీల సంఖ్య పెంచాలని రైతులు కోరగా బుధవారం నుండి ప్రతి రోజు రెండు లారీలు కేంద్రం నుండి ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. రైతులు ప్రతి బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున లారీలో తరలించే ముందు తీసుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎవరు ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఆలా ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. తహసిల్దారు తన ఫోన్ నెంబర్ను సెంటర్ ఇన్చార్జికి ఇవ్వాలని, ఏవైనా సమస్యలు వస్తే రైతులు, నిర్వాహకులు తహసిల్దార్ కు ఫోన్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు పంపించాలని, మొత్తం కుప్పలన్నీ ఒకేసారి పంపించాలన్న ఉద్దేశంతో ఆగకుండా, ఒక లారీలో ఎంతవరకు ధాన్యం పంపడానికి అవకాశం ఉంటే అంతవరకు పంపించాలని,తక్కిన ధాన్యాన్ని తర్వాత లారీలో పంపించాలని చెప్పారు. రికార్డులు సరిగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ ,ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, తహసిల్దార్ వెంకటేశ్వర్ రావు ఉన్నారు.

# 20 మే 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సహకరించాలి..

## సిఐటియు.కార్మికుల హక్కులను పరిరక్షించాలి.లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి మరియు అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాలలో 20 మే 2025 దేశభక్తి సమ్మెను జయప్రదం చేయడానికి యాజమాన్యాలు సహకరించాలని సమ్మె నోటీసులు బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల పైన కార్మిక హక్కుల పైన ఎక్కుపెట్టిన యుద్ధంలో దేశవ్యాప్తంగా కార్మిక లోకం ఐక్యమై పోరాటం



చేస్తున్నదని అన్నారు. యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలకు , కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లు అమలు చేయాలనే ఆపేక్ష అనేది ముఖ్యమైన భాగంగా ఉందన్నారు. ముఖ్యంగా పని గంటలు పెంపుదల మరియు పని పరిస్థితులలో మార్పులు ట్రేడ్ యూనియన్ హక్కులను హరించడం శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం కార్పొరేట్ల లాభపేక్ష నెరవేర్చడం కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటీకరణ ఆపాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భీ.మణిక్యం, ప్రవీణ్, నీరుడి యాదయ్య, కే. ఆంజనేయులు, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు..



# తరుగు తీయకుండా మిల్లులకు తరలింపేంటి ?

## కేంద్రం ఇంచార్జ్‌కి షోకాజ్ నోటీస్ జారీ

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

తాలు, తరుగు తీయకుండానే ధాన్యాన్ని మిల్లులకు పంపిస్తుండటం పట్ల ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ కి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, రామగిరి శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఎప్పటినుండి నడుస్తున్నదని ? ఎన్ని రైస్ మిల్లులకు ధాన్యం వెళుతున్నదని? ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఎప్పుడు వచ్చాయని ?వివరాలు అడగగా? గత నెల 9 నుండి నిర్వహిస్తున్నామని, 4 రైస్ మిల్లులకు ధాన్యం వెళుర్తున్నదని నిర్వాహకులు చెప్పారు. గత రెండు రోజుల నుండి లారీలు రాలేదని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిరోజు రెండు లారీలు కేంద్రానికి వచ్చేలా చూస్తామని తెలిపారు. ఇంకా ఎన్ని రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ నిర్వహించాలని వివరాలు కనుక్కుని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలని ఆదేశించారు. అనంతరం ఆమె మిల్లులకు పంపించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలను తనిఖీ చేయగా ,,ఆ బస్తాలలో తాలు, తరుగు ఉండడంపై సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాలు, తరుగు తీయకుండా పంపిస్తే మిల్లుల వద్ద ధాన్యం తిరస్కరించడం జరుగుతుందని, అలా ఎందుకు పంపిస్తున్నారని? సెంటర్ ఇన్చార్జిపై ఆగ్రాహం వ్యక్తం చేయడమే కాక షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించినందుకు గాను అవసరమైతే వచ్చే సంవత్సరం కేంద్రం బాధ్యతలను వేరొకరికి అప్పగిస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, సరైన తేమ శాతం ఉండి, తాలూ ,తరుగు లేకుండా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అంతేకాక ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం చెరువుకు సమీపంలో ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, వచ్చే సంవత్సరం కొనుగోలు కేంద్రాన్ని మార్చాలని చెప్పారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ యాదగిరి, తదితరులు ఉన్నారు.



# భూ భారతితో సమస్యలకు చెక్

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంలో సాదా బైనమా, పిఓటి వంటి సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్రప్రభుత్వం పైలెట్ మండలం నకిరేకల్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల భూ భారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో అవగాహన సదస్సులను నిర్వహించిన విషయం తెలిసిందే. భూముల సమస్యలపై గతంలో నిర్వహించిన 4 పైలెట్ మండలాలు మినహాయించి ప్రస్తుతం 28 జిల్లాలలో ఒక పైలెట్ మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ నెల 5 నుండి తిరిగి జిల్లాకు ఒక పైలట్ మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నది. నల్గొండ జిల్లాకు సంబంధించి నకిరేకల్ మండలాన్ని పైలట్ మండలంగా తీసుకోగా, ఈ నెల 5 నుండి ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతున్నది. బుధవారం నకిరేకల్ మండలం చందనపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా మండల తహసిల్దార్ జమీర్ మాట్లాడుతూ గ్రామంలో అప్పటివరకు 46 దరఖాస్తులు వచ్చాయని చెప్పగా, ఎలాంటి కేసులు వచ్చాయని జిల్లా కలెక్టర్ అడిగారు. పిఓటి, సాదా బైనామాకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అసైన్మెంట్ భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని, అయితే అసైన్మెంట్ భూములను అమ్మడం కొనడం చేయకూడదని, 2017 కు ముందు ఏదైనా లావాదేవీలు జరిగినట్లయితే అలాంటి వాటికి దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలించడం జరుగుతుందని, రైతు తప్పనిసరిగా మొఖా మీద ఉండి సరైన ఆధారాలు ఉండాలని తెలిపారు. 2017 తర్వాత ఏవైనా లావాదేవీలు జరిగినట్లు ఉంటే అలాంటి వాటిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయదని స్పష్టం చేశారు. సాదా బైనమాకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు ఉండడం వల్ల అలాంటి వాటిని పరిష్కరించేందుకు సమయం పడుతుందని చెప్పారు. ఇలాంటి వాటికి కూడా భూభారతిలో పరిష్కరించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని, ఆర్డీవో కార్యాలయంలో వీటిని రెగ్యులరైజ్ చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు . గ్రామంలో 75 సర్వే నెంబర్లో ఆదనపు భూమి విషయాన్ని, గతంలో అసైన్మెంట్ ఇచ్చిన భూములు ఇతరుల పేర్లపై ఉన్న విషయాలను గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను ఆధారాలతో సహా పరిశీలించిన తర్వాత సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వేయర్ల కొరత కారణంగా భూములకు సంబంధించి సర్వే విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ప్రభుత్వం లైసెన్స్ సర్వేలను ఇస్తున్నందున సర్వే సమస్యలు తీరిపోతాయని కలెక్టర్ తెలిపారు. నకిరేకల్ మండలాన్ని పైలట్ కింద తీసుకొని భూ భారతిలో సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతున్నదని, అందువల్ల సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె రైతులతో కోరారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు.






## నడిగూడెం ఎంపీడీవోగా హరిసింగ్ బాధ్యతలు స్వీకరణ.



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

నడిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గుగులోత్ హరిసింగ్ నడిగూడెం ఎంపీడీవో గా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నేరేడుచర్ల ఎంపిఒగా పనిచేస్తూ నడిగూడెం ఎంపీడీవో గా బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో హరిసింగ్ ను ఎంపీవో విజయకుమారి, సూపరిండెంట్ ఇమామ్, కార్యాలయం సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరికలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బుధవారం రోజున మసీద్ బండ మారబోయిన రవి యాదవ్ కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ లోకి గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువత జాయిన్ కావడం జరిగింది. బి ఆర్ ఎస్ యువ నాయకులు రవి యాదవ్ మాట్లాడుతూ పార్టీ లకి యువత వెన్న ముక లాంటిది మా పార్టీ లోకి చేరడం మాకు ఎంతో సంతోషం గా ఉంది అంటూ చెప్పుకొచ్చారు. అనంతరం యూత్ లీడర్ సాయి మాట్లాడుతూ కే టీ ఆర్ హైదరాబాద్ కి చేసిన సేవలు అందరు మరిచి కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక చేసింది ఏం ఉంది అని దుయ్య బట్టారు. రేవంత్ రెడ్డి ఎపుడు చూడు కే సి ఆర్ మీద లేదా బి ఆర్ ఎస్ గవర్నమెంట్ మీద చెడు గా చెప్పడం తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏం లేదు అని చెప్పుకొచ్చారు. ఈసారి వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుంది అని అన్నారు మా యువత మద్దతు ఎల్లవేళలా మారబోయిన రవి యాదవ్ ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు, గడ్డం శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్ యాదవ్, స్వామి, కార్తీక్, మనోజ్, ఆకాష్, చోటు, చరణ్, బన్నీ, ఆకాష్ కుమార్, సాయి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ కవి రచయిత, బుక్కా సత్యనారాయణకు డాక్టరేట్ పురస్కారం ప్రధానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



న్యూఢిల్లీ కి చెందిన ప్రముఖ సంస్థ డాక్టర్ దోమనా చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ నేషనల్ ప్రెసిడెంట్ చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ న్యూఢిల్లీ కు చెందిన వారి ఆధ్వర్యంలో ఈ నెల 17న న్యూఢిల్లీలో కళామంచ్ ఏపి ఆడిటోరియం ఆపోజిట్ ఆంధ్ర అసోసియేషన్ రోడ్ న్యూఢిల్లీ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ కవి రచయిత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణ ఆ వేదికపై డాక్టరేట్ పురస్కారం అందుకోబోతున్నారు.ఈ డాక్టరేట్ పురస్కారం తెలంగాణ రాష్ట్రంలో వీరి ఒక్కరికే డాక్టరేట్ దక్కటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం. ఈ డాక్టరేట్ పురస్కారం అందుకున్న తొలి జిల్లా వ్యక్తిగా అరుదైన గుర్తింపును పొందనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటిఅడిషనల్ స్పీకర్ డాక్టర్ పైడి నవనీత రవీందర్‌స్పీకర్ డాక్టర్ దోమల చిన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ స్పెషల్ చీఫ్ గెస్ట్ రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ. ముఖ్య అతిథి డాక్టర్ దాడి సత్యనారాయణ.ఎక్స్ మేయర్ మరియు కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్‌స్పెషల్ చీఫ్ గెస్ట్ డి నాగేశ్వరరావు ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ న్యూఢిల్లీ చేతుల మీదుగా సత్యనారాయణ ఈ డాక్టరేట్ అందుకోబోతున్నారు.దోమలు చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆయా రంగాల్లో సేవలందించిన వారికి డాక్టరేట్ ప్రధానం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం నుండి ఆయా రంగాల్లో సేవలు అందించిన కవి రచయిత సామాజిక సేవకులు సత్యనారాయణ సేవలను గుర్తించి న్యూఢిల్లీకి ఆహ్వా నం పంపించి పురస్కారం అందించడం జరుగుతుందని చైర్మన్ శ్రీ చెన్నారావు పేర్కొన్నారు. ఇలా సేవ దృక్పథం కలవారిని గౌరవించుకోవడం గొప్ప సాంప్రదాయమని పేర్కొన్నారు. బుక్కా సత్యనారాయణ మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం వంటి పుస్తకాలు వెలువరించి తన రచనలతో సామాజిక చైతన్యం కలిగించారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రి చే సాహితీ పురస్కారం నగదు పురస్కారం అందుకున్నారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో నిర్వహించిన 6 ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అన్నింటిలో పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగారు.డాక్టర్ సినారె గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ జీవీ సుబ్బారావు జీవి పూర్ణచంద్రరావు వంటి ప్రముఖుల సాహితీ వారసత్వంతో ఒంగోలు రాజమండ్రి విశాఖపట్నం వరంగల్ కరీంనగర్ నిజామాబాద్ సాహితీ సభల్లో కీర్తి పురస్కారాన్ని అందుకున్నారని గుర్తు చేశారు. వీరు కవిగా రచయితగా సమాజ సేవకులుగానే కాక వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బహుముఖ సేవలు అందిస్తున్నారని ముఖ్యులు అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో చనిపోయిన వారిని ఖననం చేయుట, చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సహాయం ఇప్పించటం కరోనా పరిస్థితులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్య క్రమాల్లో విరివిగా పాల్గొని మరియు అనాధలకు అన్నదానం వివిధ సేవ రంగాలలో సేవలు అందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు డాక్టరేట్ అందుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు.సత్యనారాయణ మునుముందు ఇంకా ఎన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని అభిలాష ఇస్తున్నట్లు వికాస వేదిక అధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ వికాస వేదిక జిల్లా కార్యవర్గం జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, అక్షరాలు తోవా నిర్వాహకులు నామా పురుషోత్తం రాచమల్ల ఉపేందర్ శ్రీనివాస్ పలువురు కవులు రచయితలు సత్యనారాయణకు డాక్టరేట్ రావడం ఎంతో ఆనందదాయకమని ఇంకెన్నో పురస్కారాలు అందుకోవాలని అన్నారు.

# స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైన న్యాయవాది పోలే విష్ణును సన్మానించిన న్యాయవాదులు

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయవాది పోలే విష్ణు స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైన సందర్భంగా మొదటి సారి దేవరకొండ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఏ కే లా అసోసియేషన్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఏ కే లా అసోసియేషన్ చైర్మన్ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ వారికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఇటీవలే దేవరకొండ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా వస్కుల శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా వారికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నీరసనమెట్ల సుందరయ్య,ఇరిగి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.







# రజక సంక్షేమ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలిగా గూడేపు దీప



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి ఆదేశానుసారం బుధవారం నాడు సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం అనుబంధంగా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా హుజూర్ నగర్ కు చెందిన గూడెపు దీపరజక ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ సమగ్రత కోసం జరిగే యుద్ధంలో మేము మీవెంటే

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి

## ఆపరేషన్ సింధూర్ గర్వకారణం

## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు- మహదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

దేశంలో శాంతి సామరస్యాన్ని కాపాడుతూ.. దేశ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధానికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రజలు అందరూ భారత ప్రభుత్వం వెంటనే ఉంటారనిఅన్నారు, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణం అని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ తెలిపారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. భారత బలగాల త్యాగాన్ని ప్రశంసించారు.ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నామని తెలిపారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంకా చాలా గుణపాఠాలు ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు నేర్పించాలని అన్నారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధూర్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగా భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తను ఆశిస్తున్నట్లు తెలిపారు.



# భవిష్యత్తు కమ్యూనిస్టులదే





## ఎర్ర జెండా రాజ్యం రావడం ఖాయం పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదు.

### గన్నా చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్ర జెండా కు పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుదవారం నాడు గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో వెలిదండ, రంగాపురం గ్రామాల సిపిఐ శాఖా మహాసభ తిరగమళ్ళ కిరణ్, మామిడి శ్రీనివాస్ అధ్యక్షుతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూపెట్టుబడి దారి విధానం పతనం ఖాయం అనిఅన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వము పెట్టుబడిదారులకు, అధికారం లో వున్న పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ, పేదలను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని చాలా మంది రైతుల రుణాలు మాఫీ చేయలేదు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రెండు లక్షల పైన ఋణం తీసుకున్న వారివి కూడా వారి ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేసి ఇచ్చిన హామీ ని నెలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ మహాసభ లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోటు పూర్ణచంద్రరావు,కడియాల అప్పయ్య, ఎడ్ల అంజిరెడ్డి, మామిడి శ్రీనివాస్, ప్రధాని సైదులు,కట్ట అశోక్,సుందరయ్య, పోటు కృష్ణ బాబు, రాజా సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల భారత త్రివిధ దళాలకు మాజీ ఎంపీ నామ అభినందనలు

**-17వ లోక్ సభలో నే పీఓకేను ఇండియన్ కాశ్మీర్ గా చేయాలని కేంద్రాన్ని కోరా : మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పహల్గామ్ దాడి అనంతరం ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా దేశ భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాడుతున్న భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరవలేమని ఈ సందర్భంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవటం పట్ల భారత త్రివిధ దళాలుకు అభినందనలు తెల్పుతూ బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు.బుధవారం తెల్లవారుజామున భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా మళ్లీ ఒకసారి భారత పౌరులకు భద్రత కల్పించేందుకు సైన్యం ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రపంచానికి చూపించిందని కొనియాడారు.ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను అభినందిస్తూ భారత సైనికులకు నామ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గత పదిహేడవ లోక్ సభలో చారితాత్మక ది జమ్మూ కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ సవరణ బిల్ లోక్ సభ లో ప్రవేశపెట్టినప్పుడు తమ నాయకుడు కేసీఆర్ సూచనలకు అనుగుణంగా నాడు బిఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఆ బిల్లుకు మద్దతు తెల్పడం తో పాటు పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయండని నాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నేడు జరిగే డిప్యూటి సీఎం, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేడు నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాతా శిశు సంరక్షణ కేంద్రం జిల్లా ఆసుపత్రిని కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు వారి బంధువులతో మాట్లాడారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మే



8న జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంత్రులు దామోదర్ రాజనర్సింహ తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్గి వెంకటరెడ్డి పార్లమెంట్ సభ్యులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సంబందించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు స్టాఫ్ రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకోని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్,ఆర్టిఐ కన్వీనర్‌గా చంద్రశేఖర్ గుప్తా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్ టి ఐ కన్వీనర్ గా ఖమ్మం బార్ అసోసియేషన్ కు చెందిన కోన చంద్రశేఖర్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కోన చంద్రశేఖర్ గుప్తా గతంలో ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి


KONA CHANDRA SHEKAR GUPTA

బట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామరెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్ దండా సుధాకర్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సింగం జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంప్రహెన్సివ్ అబార్షన్ కేర్ శిక్షణ శిబిరం

## సందర్శించిన డీ , ఎం,హెచ్,ఓ

## డా, సాంభశివరావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



బుధవారం కాంప్రహెన్సివ్ అబార్షన్ కేర్ శిక్షణ శిబిరం సందర్శించిన వరంగల్ జిల్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు. సికేఎం హాస్పిటల్ వరంగల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు నిర్వహిస్తున్న కాంప్రెన్సివ్ అబార్షన్ కేర్ శిక్షణ శిబిరమును సందర్శించినారు. ఆర్ ఎమ్ ఓ డాక్టర్ మురళి సిబ్బందితో కలిసి శిక్షణ వసతులను సీ,కే,ఎం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.అనంతరము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ధర్మారం ఉకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సంగెంలో ఆకస్మికంగా పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓ ,ఆర్,ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో సికేఎం హాస్పిటల్ ఆర్ఎంవోలు డాక్టర్ మురళి,సత్యజిత్,వంశీకృష్ణ , పల్లె దావకాన వైద్యులు, కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం



## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తుంగతుర్తి నియోజకవర్గ 9 మండలాల ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్ధిదారులకు రూ .3,936,000 లు 94 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా తుంగతుర్తి నియోజకవర్గం లో ఎంతోమంది నిరుపేదలకు వరంగా మారిందని అన్నారు గత పాలకుల నిర్లక్ష్యమూలంగా నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో సీఎం ఆర్ ఎఫ్ పథకం నిరుపయోగంగా మారిందని అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో జరుగుతున్న ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామస్థాయిలో ఉన్న లబ్ది దారులకు తాము పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఎందరో వివిధ కారణాలవల్ల ఇబ్బందులకు గురవుతున్న వారికి ఈ పథకాన్ని అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం దిగ్విజయంగా కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లతో తో పాటు అన్ని పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పి ఎ సి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణు రావు, 9 మండలాల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువతను నిండా ముంచనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బారి అశోక్ కుమార్ తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



ఎన్నికలలో యువతకు మాయ మాటలు చెప్పి వారిని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు స్వయంగా అధికారంలో ఉండి యువతకు రాజీవ్ యువ వికాస పథకం అనే ఒక పేరును పెట్టీ దానికి 6 వేల కోట్ల నిధులు కేటాం ఖంచి ప్రతియువకుడికి పలు రుణాల ద్వారా ఆర్థికసాయం అందిస్తామని నేడు అదే పథకానికి సంబంధించి సిబిల్ స్కోర్ ఉంటేనే అట్టి పథకానికి అర్హులు అని నేడు వారిని గందరగోళంలో నెట్టిందిఅన్నారు,ఆయా బ్యాంకులు వారి సిబిల్ స్కోర్ ను బట్టే వారికి అనుమతి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం వలన ఎంతో మంది ఎస్సీ , బీసీ ఎస్టి , మైనారిటీ,ఇబీసీ నిరుద్యోగ యువత జీవితాలను కాంగ్రెస్ పార్టీ మళ్ళీ వెనక్కి నెట్ట బోతున్నరన్నారు అదే విధంగా ఒక పక్క నమోదు ప్రక్రియ గడవక ముందేవారి ఆశలు ఆవిరి అవుతున్నాయి,ఎన్నికల సమయంలో ఇస్తానన్న రెండులక్షల ఉద్యోగాలుఏక్కడ,నిరుద్యోగ భృతి ఎక్కడ,18 సం.నిండిన ఆడబిడ్డకు స్కూటీ ఎక్కడ అని వాపోయారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా మోసం చేస్తూ పోతే రానున్న రోజుల్లో విద్యార్థులు,నిరుద్యోగులు, ఆడబిడ్డలు చూస్తూ ఊరుకోరు తప్పకుండా రానున్న రోజుల్లో వారికి ఉన్న ఏకైక ఆయుధం ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అని పేర్కొన్నారు.

# అధికారులు సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థ ను నిర్ములించాలి.

## కార్మికులకు కనీస వేతనము అమలు చేయాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**




అధికారులందరుసమన్వయము చేసుకుంటూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను నిర్ములించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలిమినేషన్ %ఓ% ఏరాడిక్షన్ అఫ్ చైల్డ్ %ఓ% ఆడాలసెంట్ లేబర్ డిస్ట్రిక్ట్ టాస్క్ పోర్స్ కమిటీకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షత వహించారు . ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలని పనులలో పెట్టుకుంటే యజమానులపై కేస్ తో పాటు జరిమానా వేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.వచ్చే 15 రోజులలో తహసీల్దార్ లు, ఎంపిడిఓ లతో మండల స్థాయి టాస్క్ పోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలనిసూచించారు.ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలలో, దుకాణాలలో ఉన్న బాల కార్మికుల్ని గుర్తించాలని అలాగే మున్సిపల్ కమిషనర్లు ట్రేడ్ లైసెన్స్, టాక్స్ వసూలు, శానిటేషన్ చేసేటప్పుడు దుకాణాలలో బాల కార్మికులని గుర్తించాలని, గ్రామాలలో పంచాయతీ సిబ్బంది మహిళ సంఘాలు, అంగన్వాడీ టీచర్ల ద్వారా గుర్తించి మండల స్థాయి టాస్క్ పోర్స్ కి వివరాలు తెలిపితే బాల కార్మికుల్ని బడిలో చేర్పించి, వారికీ హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటారనితెలిపారు.వ్యవసాయ శాఖ సిబ్బంది తల్లి దండ్రులకి పిల్లలను వ్యవసాయ పనులకి తీసుకెళ్లకుండా అవగాహన కల్పించి బడిలోచదువుకునేలా ప్రోత్సాహించాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ నిర్వహించినప్పుడు గుర్తించిన పిల్లలను వైద్య ఆరోగ్య శాఖ కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో ధైర్యం నింపి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ వారు ద్వారా పునరావాసం కల్పించాలని తెలిపారు.ఇటుకబట్టీల వారు ఫ్యాక్టరీ చట్టం ప్రకారం కార్మిక శాఖ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కార్మికులు ఎంత మంది ఉన్నారు,వారి ప్రాంతం వయస్సు లకి సంబందించిన వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే తనిఖీ లు చేపట్టలని, బొగ్గు బట్టిలపై అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు.సంచారజాతులకి సంబందించిన వారి పిల్లలను, ఇటుక బట్టి లకి వారి చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు నుండి రేషన్ ఇప్పించాలని, 5-18 సం. ల పిల్లలను వెల్ఫేర్ హాస్టల్స్ లో చేర్పించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ జూలై లో నిర్వహించే ముందు జూన్ లో మరోసారి టాస్క్ పోర్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని అన్నారు.

# పటాన్ చెరు బిజెపి పార్టీ డైనమిక్ నేత నరేష్ కుమార్ రాజ్ నాగసాని జన్మదిన వేడుకలు..

## అభిమానులు, పార్టీ కార్యకర్తల శుభాకాంక్షలు అభినందనల వెల్లువ..

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**



బుధవారం రోజు మే 6న పుట్టినరోజు జరుపుకున్న సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు 113వ డివిజన్, బిజెపి పార్టీ డైనమిక్ యువ నాయకులు, ప్రజల ఆత్మ బంధువు నరేష్ కుమార్ రాజ్ నాగసాని ముదిరాజ్, జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.అభిమానులు, కార్యకర్తలు ఆయనను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనల వెల్లువ కోలాహలంగా జరిగింది. ప్రముఖులు నరేష్ కుమార్ ఉద్దేశిస్తూ ఆయన విశిష్టత గురించి మాట్లాడతూ.. తోటి ప్రజ నాయకులు, యూత్ నాయకులు..మా ప్రియమైన యువ నాయకులలో యువ అపర చాణక్యుడు..మాటల్లో చాతుర్యం..వినయ విధేయతలు.. పెద్దలపట్ల అభిమానం.. మన ఇంట్లో కలిసిపోయే ఆప్తుడు... మృదుస్వభావి, కుటుంబంలోనే కాక అందరితో (భారత కుటుంబంలో) నేను సైతం అంటూ కలిసి ముందు అడుగు వేస్తున్న యువ కెరటం, అనునిత్యం ప్రజా సేవయే మాధవ సేవయే...అంటూ, అన్న అంటే నేను ఉన్నానంటూ... చిన్న వయసులోనే ఎన్నెనో బ్లడ్ డొనేషన్ కార్యక్రమలు, కరోనా (కోవిడ్- 19) మహమ్మారి కాలంలో కూడా నరేష్ కుమార్ చేసిన ఎలలేని సేవలు వర్ణనాతీతం భవిష్యత్తు మరింత ఉన్నతంగా, మరిన్ని ఉన్నత స్థాయి శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ.... ప్రజల మంచి కోరకు నరేశ్ కుమార్ లాంటి సేవా భావం గల యువ నాయకులు నేతగా ముందు రావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నవీన్ ముదిరాజ్ (అడ్వకేట్), చిట్ల. శివ కుమార్ ముదిరాజ్,(మీడియా కన్సల్టెంట్), భారత్, సునీల్, కుందన్ ముదిరాజ్, ఇతరులు పాల్గొన్నారు....

# చురుకుగా సాగుతున్న వేసవి శిక్షణ శిభిరం విద్యార్థుల ఆసక్తి, అపూర్వ స్పందన..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**





మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మూడవరోజు వేసవి శిక్షణా శిబిరం లో భాగంగా బుధవారం రోజు ఫిట్ నెస్ ఎక్సర్సైజ్, నృత్య అభ్యాసం, కర్ర సాము ఆవశ్యకత - ప్రదర్శన 3 అర్ ఎస్ అభ్యాసం, చిత్రం చూసి కథ ను చెప్పడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు తెలిపాడు. వేసవి సెలవులను పిల్లలు వృధా చేసుకోకుండా ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలనీ అయన సూచించారు. ఎప్పుడు చదువులే ముఖ్యం కాదని, మానసిక వికాసం కొరకు ఈ లాంటి అటవిడుపు కార్యక్రమాలు కూడా ముఖ్యమేనని పేర్కొన్నారు.

# చందానగర్ లో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332 వ ఆరాధనోత్సవం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పటాన్ చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి బుధవారం రోజు, చందానగర్ శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన మహోత్సవం లో పాల్గొనడం జరిగింది, శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం కమిటీ సభ్యులు రామంతపూడి బ్రహ్మం,బి కోటేశ్వరరావు ,ఎస్ మురళి, వి సుధాకర్ చారి, పి సుధాకర్, పి బ్రహ్మచారి, ఎస్ బ్రహ్మం చారి, తదితర సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ,మోత్కూరు దత్తాత్రేయ చారి, హర్ష చారి ఇతర విశ్వబ్రాహ్మణ మిత్రులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదుగాలి

## స్వయం ఉపాధి రంగం లో రాణించాలి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహిళలకు ఉపాధి కల్పనగా మగ్గం శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని హనుమకొండ వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు,డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. బుధవారం ఎఫ్, ఎం ,ఏం సాంఘిక సేవ సంస్థ సహకారంతో హన్మకొండ జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని సమ్మయ్య నగర్ నందు మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దామెర నర్సయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అనితా రెడ్డి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్స్టైల్ రంగంలో టైలరింగ్ రంగంలో మహిళలకు చాలా ఉపాధి అవకాశాలు ఉన్నాయని దాన్లో భాగంగానే మగ్గం శిక్షణ అనేది మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారి ఆర్థిక స్వావలంబనకు ఉపాధి మార్గంగా ఉంటుందని కావున మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్,ఎం,ఎం ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ ఎర్ర శ్రీకాంత్,తీరాల యుగంధర్ లతా,రజిని పాల్గొన్నారు.

# భూమిని రక్షించి భూగర్భ జలాలను కాపాడాలి

## జిల్లా సాంస్కృతిక సారధి శ్రీకాంత్

**తిరుమలగిరి/నాగారం, అక్షిత ప్రతినిధి:-**

నాగారం మండలం మాణిక్యం తండాల వేసవికాలం ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండ నీటి నిలువలు చెక్ డ్యాములు ఊరకుంటల సామర్థ్యం పెంచాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడినారు.అదేవిధంగా మత్తుకు మదకద్రవ్యాల వాడకం ద్వారా యువత తల్లిదండ్రులకు భారం కావద్దు భరోసా కావాలి అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను "భూ భారతి" చట్టం గురించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దావుల సంతోష్, సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఐకెపి సెంటర్‌ను తనిఖీ చేసిన ఎమ్మార్వో

**తిరుమలగిరి, రక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలో మలిపురం ఐకేపీ సెంటర్ ను తనిఖీ చేయటం జరిగినది అట్టి తనిఖీ లో కంట బరువు కింటలకు 2 కిలోలు తేడా ఉన్నందున తునికళాకోళతాల శాఖ కు తెలియపర్చటం జరిగినది. ఇట్టి విషయం రైతులతో మాట్లాడటం జరిగినది 2 వ సెంటర్ అంబేద్కర్ నగర్ సంటర్ ను సందర్శించటం జరిగినది అక్కడ వడ్లు అరబెట్టే సమస్య ఉన్నందున వెంటనే మిల్లర్ నుండీ మాట్లాడి రెండు లారీలు దించుకోటానికి ఆర్డర్ ఇవ్వ నైనది సమస్యను పారష్కరించా నైనది ఇట్టి కార్యక్రమానికి తహసీల్దార్ హరిప్రసాద్, నాయబ్ తహసీల్దార్, యస్ ఐ వెంకటేశ్వర్లు హాజరు కావటం జరిగినది.

# లే అవుట్ అనుమతులు పక్కగా అమలు చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో మూడు లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదన రాగా వాటిని కమిటీ నిబంధనల ననుసరించి పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేసింది. ఈ సమావేశంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి జ్యోతి, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, రోడ్ల భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖ, ల్యాండ్స్ సర్వే విభాగం అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం.

## 49వసారి రక్తదానం చేసిన ఓరుగంటి కిట్టు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

స్వర్ణ భారతి ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి కిట్టు 49 వ సారీ రక్తదానాన్ని చేసి ప్రాణదాతగా నిలిచారు. బుధవారం కోదాడ పట్టణంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న గీత అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కావడంతో వారు స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులను సంప్రదించారు. వెంటనే విషయం తెలుసుకున్న ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్ ఓరుగంటి కిట్టు ను సంప్రదించి 49 వ సారి తన రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని తప్పనిసరిగా యువతీ, యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, వెంపటి వెంకటరమణ, నజీర్, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి

## కోదాడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపురి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలు బ్యానర్ లను ఆవిష్కరించి మాట్లాడారు. మార్చి 2025 ఇంటర్ ఫలితాల్లో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయ మన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రిన్సిపాల్ , అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఇంటర్లో ప్రవేశం పొందాలని కోరారు. మొదటిసారి కళాశాలకు విచ్చేసిన చైర్పర్సన్ ను ప్రిన్సిపల్ డి.విజయ నాయక్ అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ నాయక్ అధ్యాపకులు జాన్ పాషా ,శ్రీధర్ ,మహేష్, కృష్ణ, వీరన్న, వెంకటేశ్వరరావు నాగరాజు, ఉపేందర్ ,మదర్ కొల్లు శ్రీనివాస్ , ధనుంజయ రవి వర్మ, మణి, నాగరాజు పాల్గొన్నారు.

# దేశ రక్షణకే ఆపరేషన్ సింధూర్

## రఘువీర్ రెడ్డి

**మిర్యాలగూడ, మే 7 అక్షిత ప్రతినిధి :**

దేశరక్షణ, సమైక్యత, సమగ్ర కోసం కేంద్రం పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై చేపడుతున్న దాడులకు భారత పౌరుడిగా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మున్న యమహా షోరూంలో విలేఖరులతో మాట్లాడుతూ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు అమరులైనారని, దీనికి జవాబుగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ లోని సుమారు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి ధ్వంసం చేయడం, ఉగ్రవాదులు హతం చేయడం పట్ల సైన్యాన్ని అభినందించారు. ప్రభుత్వం ఆపరేషన్ కు పూర్తి సహకారం ఉంటుందని, ప్రజలు దేశ సమగ్రత సమైక్యత కోసం పాటు పడతారని ఆయన తెలిపారు. యుద్ధం వస్తే సైన్యం దీటుగా సమాధానం ఇస్తుందన్న ధైర్యం ఆపరేషన్ విజయవంతం కావడంతో ప్రజల్లో కలిగిందని, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1971లో కీ.శే. ఇందిరాగాంధీ ప్రధానిగా తూర్పు పాకిస్థాన్ ను స్వాధీనం చేసుకున్నామని, బంగ్లాదేశ్ ఏర్పాటుకు సహకరించామని ఎమ్మెల్సీ కే.శంకర్ నాయక్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ వల్ల విచ్ఛిన్నకర శక్తులకు బుద్ధి చెప్పినట్టయ్యిందని అన్నారు. ఉగ్రదాడులను నివారించేందుకు నిఘా పకడ్బందీగా ఉండాలని ఆయన కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుల మతాలకతీతంగా ఐక్యంగా ఆపరేషన్ కు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. వారి వెంట మిర్యాలగూడ, అంబర్ పేట ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఆలేరు వెంకటేశం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ముజ్జా రామక్రిష్ణలున్నారు.

